
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం/ఫిబ్రవరి/13/2023
https://vijayamdaily.com





## రేగాకు రేవంత్ సవాల్..

(మణుగూరు/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మిగతా 2 లో..

# రణమా..? శరణమా..?

-రేగా కాంతారావును వదిలేదే లేదన్న రేవంత్ రెడ్డి -ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం
-డబుల్ బెడ్రూం ఉన్న గ్రామాల్లో బీఆరెస్ ఓట్లు అడగాలి -కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ను లాక్కుంటావా..? మా ఆఫీస్ మాకు ఇచ్చేయ్ ఇవ్వకుంటే మా ప్రభుత్వంలో రేగాను కట్టేసి ఆఫీస్ ముందు నిలబెడతా -కేసీఆర్ కు కాలం చెల్లింది..
-ఆయన రద్దైన వెయ్యి నోటు లాంటివాడు -అటు మోదీ, ఇటు కేడీ తెలంగాణకు ద్రోహులు
-రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే -మణుగూరు సభలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం







## గంజాయిపై పోలీసులు
# ఉక్కుపాదం

-ఉమ్మడి జిల్లాలో 882 కేజీల గంజాయి పట్టివేత
-ఖమ్మంలో 401 కేజీలు, భద్రాచలంలో 488 కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులు
-వివరాలను వెల్లడించిన సీపీ విష్ణు ఎస్.వారియర్, కొత్తగూడెం ఎస్పీ వినిత్

మిగతా 3 లో..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ఖమ్మం జిల్లాలో గంజాయి రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఖమ్మం మీదుగా గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాకు చెక్ పెట్టారు. విశాఖపట్నం గ్రామీణ జిల్లా నుంచి మహారాష్ట్రలోని అంకోలాకు తరలిస్తున్న గంజాయిని టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న





## మూడో విడత అక్రిడిటేషన్‌లను వెంటనే
# మంజూరు చేయాలి

-అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ వర్తింపజేయాలి
-జిల్లా కలెక్టర్ కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతి



మిగతా 3 లో..

## సీసీ రోడ్లు, డ్రైన్లకు ఎంపీ ల్యాడ్స్ నిధులు

ఎంపీ నామ నామ నాగేశ్వరరావు

2 లో..



# రేగాకు రేవంత్ సవాల్.. రణమా..? శరణమా..?











(మణుగూరు/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.. కాంగ్రెస్ లో గెలిచి కన్నతల్లికి సున్నం కొట్టి పైసల కోసం ప్రభుత్వంలో కలిసిపోతావా...? అసలు నిన్ను వదిలేదే లేదని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. "అభివృద్ధి పేరుతో పార్టీ మారిన ఎమ్మెల్యే రేగాకాంతారావుకు సవాల్ విరుతున్నా. పినపాక నియోజకవర్గంలో ఏ ఊర్లో ఇందిరమ్మ ఇండ్లు ఉన్నాయో అక్కడ మేం ఓట్లు అడుగుతాం. డబుల్ బెడ్రూం ఉన్న గ్రామాల్లో బీఆరెస్ ఓట్లు అడగాలి. ఈ సవాలుకు సిద్ధమా?" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 7వరోజు పినపాపక నియోజకవర్గం పరిధిలో అశ్వాపురం మండలం గొల్లగూడెం నుంచి మణుగూరు అంబేద్కర్ సెంటర్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ ప్రాంతంలో ప్రధానమైన సమస్య పొడుభూములకు పట్టాలు. భూమి కన్నతల్లి లాంటిది.. మనకు జీవనాధారం. పోడు భూములకు పట్టాలు ఇస్తానని కేసీఆర్ చెప్పి తొమ్మిదేళ్లయినా సమస్య పరిష్కారం కాలే. పోడు భూములకు పట్టాలిస్తామని కాంగ్రెస్ చెప్పగానే కేసీఆర్ గుండెల్లో గుబులు పుట్టింది. అందుకే అసెంబ్లీలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిండు. తొమ్మిదేళ్లలో చేయలేనోడు తొమ్మిది నెలల్లో చేస్తాడన్న నమ్మకం లేదు. అందుకే కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చి పోడు భూములకు పట్టాలు తెచ్చుకుందాం. ఇక్కడ గోదావరి ముంపు బాధితులకు ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేసిండు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతీ పేదవాడికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలు సాయం అందిస్తాం. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ కార్మికులు క్రీయాశీలకంగా పాల్గొన్నారు. కానీ ఆయా సంస్థలకు చెందిన లక్షా 50 వేల కార్మికులు ఇప్పుడు గోస తీస్తున్నారంటే దానికి కారణం కేసీఆర్ కాదా ? ఈ ప్రాంతం ఉద్యమాలకు పోరాటాలకు పుట్టినిల్లు. ఇక్కడి ప్రజల్ని మోసం చేస్తే కేసీఆర్ ను రాజకీయంగా పాతరేస్తారు. మోదీ డబుల్ ఇంజన్ సర్కారు అంటే.. డీజిల్, పెట్రోల్ ధరలను డబుల్ చేయడమా? కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.400లకే వచ్చే గ్యాస్ సిలిండర్ ఇప్పుడు రూ. 1200కు వస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500లకే సిలిండర్ ఇచ్చి పేదలను ఆదుకుంటాం. అభివృద్ధి పేరుతో పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే సన్నాసికి సవాల్ విరుతున్నా. పినపాక నియోజకవర్గంలో ఏ ఊర్లో ఇందిరమ్మ ఇండ్లు ఉన్నయో గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం. డబుల్ బెడ్రూం ఉన్న గ్రామాల్లో అక్కడే బీఆరెస్ ఓట్లు అడగాలి. ఈ సవాలుకు సిద్ధమా? దీనికి సిద్ధపడితే బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్ కూడా రాదు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు సాయం అందిస్తాం. మా కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుగా మార్చుకుంటారా? పిర్యాదు చేసిన మా పార్టీ కార్యకర్తలపైనే పోలీసులు కేసులు పెడతారా? కబ్జా చేసిన మా పార్టీ ఆఫీసును తిరిగి ఇచ్చేయండి. లేకపోతే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో... ఇదే పోలీసులతో రేగా కాంతారావుకు బేడీలు వేయించి మా పార్టీ ఆఫీసు ముందు నుంచి తీసుకెళ్లేలా చేస్తా. నేను మాట్లాడిన మాటల మీద నిన్న అసెంబ్లీలో కేసీఆర్ కాళ్లు విరుగుతాయ్ అని అన్నడు. నేను సవాలు విసురుతున్నా కేసీఆర్ కు ఎక్కడికి రమ్మంటావో చెప్పు. మా కార్యకర్తలతో వస్తా... ఎవరి కాళ్లు విరుగుతాయో తేల్చుకుందాం. నిన్న అసెంబ్లీలో మన్మోహన్ సింగ్ పాలనను పొగిడిండు. తద్వారా మళ్లీ కాంగ్రెస్ కు దగ్గరవ్వాలని కేసీఆర్ చూస్తుండు. నోట్ల రద్దు, త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఇలా ప్రతి అంశంలో బీజేపీకి మద్దతు ఇచ్చిన కేసీఆర్ ను కాంగ్రెస్ నమ్మే ప్రసక్తే లేదు. కేసీర్ కు కాలం చెల్లింది.. ఆయన రద్దైన వెయ్యి నోటు లాంటివాడు. కాలనాగునైనా కౌగిలించుకుంటాం కానీ కేసీఆర్ ను నమ్మం. కల్వకుంట్ల కుటుంబంతో కలవం. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తా అని కేసీఆర్ కుటుంబంతోసహా సోనియాగాంధీ గారి కాళ్ల మీద పడ్డారు. అప్పుడే కొంత మంది చెప్పారు కేసీఆర్ ను నమ్మద్దు అని. కేసీఆర్ ను చూసి కాదు ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారు, ఇక అమ్మలకు కడుపు కోత ఉండొద్దని సోనియాగాంధీ గారు తెలంగాణ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ విఫలమైనప్పుడు జానారెడ్డి ఇంట్లో జేఏసీ ఏర్పడింది. జేఏసీకి జెండాలు కట్టింది మనం. దొరగారికి దండాలు పెట్టింది మనం. రాష్ట్ర ఏర్పాటు అలస్యమైతే ప్రాణాలు తీసుకుంది మనం. కానీ వచ్చిన తెలంగాణ ఏవడి పాలైందో మీరే ఆలోచించండి. అమరుల కుటుంబాలు అనాథలయ్యాయి. రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు ఆగలేదు. విద్యార్థులు జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. తెలంగాణలో ఎక్కడ చూసిన ఆరణ్యరోదనలే. అటు మోదీ, ఇటు కేడీ తెలంగాణ కష్టాలు తీర్చరు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ కు మాత్రమే ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసు. బీజేపీ పెట్టుబడిదారుల పార్టీ.. టీఆరెస్ దొరల పార్టీ. కాంగ్రెస్ పేదలు, దళిత, గిరిజన, మైనారిటీల పార్టీ. కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షుడు. దళితుడిని పార్టీ అధ్యక్షుడిని చేసే దమ్ము బీఆరెస్ కు ఉందా? వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తేనే తెలంగాణ కష్టాలు తీరుతాయి.

**అశ్వాపురం నుంచి ప్రారంభమైన పాదయాత్ర**

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర ఆరవ రోజు పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో కొనసాగింది. శనివారం రాత్రికి పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలానికి చేరుకున్న రేవంత్ రెడ్డి పాదయాత్ర ఆదివారం సెలవు ప్రకటించగా, అక్కడికి వచ్చిన నేతలతో కలిసి మాట్లాడారు. అనంతరం సోమవారం ఉదయం 9గంటలకు యాత్ర ప్రారంభం కాగా అశ్వాపురం నుంచి మణుగూరు వరకు పాదయాత్ర కొనసాగింది.

**అనూహ్య స్పందన.. అడగడుగున నిరాజనాలు**

రేవంత్ రెడ్డి పాదయాత్రకు పినపాక నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించింది. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన వేలాది మంది జనం, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. దీంతో పాదయాత్ర ద్వారా వచ్చే రహదారి జనంతో నిండిపోయింది. సుమారు రెండు, మూడు కిలోమీటర్ల పాటు జనం కనిపించారు. అలాగే రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తుండగా జనాలు నిరాజనాలు పలికారు. అడుగడుగున ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రజలు రేవంత్ రెడ్డిని చూసేందుకు ఎగబడ్డారు. రేవంత్ రెడ్డి కూడా ఓపికగా అందర్ని కలుస్తు, అభిమానులతో మాట్లాడుతూ, ప్రజలను కలుస్తు వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.

**నాలుగేళ్లు ఒక ఎత్తు.. ఈ తొమ్మిది నెలలు ఒకెత్తు : రేవంత్ రెడ్డి**

మణుగూరు సభ కంటే మహబూబాబాద్ పార్లమెంట్ బూత్ స్థాయి ఎన్‌రోలర్స్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో యాత్రను విజయవంతం కావడానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరంపై దిశానిర్దేశం చేశారు. నాలుగేళ్లు ఒక ఎత్తు.. ఈ తొమ్మిది నెలలు ఒకెత్తు. ఎన్నో కుట్రలను ఎదుర్కొంటు కార్యకర్తలు పార్టీని కాపాడినందుకు ఎన్‌రోలర్స్‌ను అభినందించారు. రాహుల్ గాంధీ గారు పేదల కోసం దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మనం ముందుకెళ్లాలి. చిన్న చిన్న సమస్యలను పక్కన పెట్టి రాహుల్ సందేశాన్ని అందరికీ చేరవేయాలి. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్ అందిచేలా చూస్తాం. కష్టాల్లో వెన్నంటి ఉన్న పార్టీ కార్యకర్తలకు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి ప్రాధా న్యత లభిస్తుంది. పార్టీని గెలిపించే బాధ్యత మీపైనే ఉంది. బూత్ స్థాయిలో మెజారిటీ తెచ్చినవారే కథానాయకులుగా ఉంటారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సీసీ రోడ్లు, డ్రైన్లకు ఎంపీ ల్యాడ్స్ నిధులు

-సత్తుపల్లి నియోజకవర్గానికి రూ.40 లక్షలు
-సామాజిక వర్గాల వారీగా నిధులు మంజూరు
-అభివృద్ధిలో పట్టణాలతో పోటీ పడుతున్న గ్రామాలు
-బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం, ఫిబ్రవరి 13(విజయంన్యూస్):

ఖమ్మం జిల్లాలోని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయిస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపులో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించి,నిధులు మంజూరు చేయడం జరుగుతుందని నామ తెలిపారు. తాజాగా సత్తుపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన విజ్ఞప్తి, వినతి మేరకు నాలుగు మండలాలకు ఆరు సీసీ రోడ్లు, రెండు మురుగు కాల్వల నిర్మాణానికి రూ 40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి రూ.20 లక్షలు, పెనుబల్లి మండలానికి రూ. 10 లక్షలు, తల్లాడ, వేంసూరు మండలాలకు చెరో రూ. 5 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశామని నామ తెలిపారు. వాటిలో 5 సీసీ రోడ్లు ఎస్సీ సామాజిక వర్గానికి మంజూరు చేయగా రెండు జనరల్, ఒకటి బీసీ సామాజిక వర్గానికి కేటాయించామని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా సమగ్రామాభివృద్ధిని సాధిస్తున్నాయని, ఇప్పుడు ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు ఉన్నాయని, తద్వారా అన్ని ప్రాంతాలు వేగంగా అభివృద్ధిని సాధిస్తూ శరవేగంగా దూసుకు పోతున్నాయని అన్నారు. పల్లెలే ప్రగతికి సోపానాలని, అందు కోసం సీఎం కేసీఆర్ గ్రామాభ్యుదయానికి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. నేడు ప్రతి గ్రామం పట్టణాలతో పోటీ పడుతూ ప్రగతిని సాధిస్తున్నాయని నామ పేర్కొన్నారు.

# గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

గంజాయిని బైపాస్ రోడ్ లో పట్టుకున్నట్లు సిపి విష్ణు ఎస్ వారియర్ తెలిపారు.సుమారు 401 కేజీల పొడి గంజాయి, డీసీఎం వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.60 లక్షల వరకు ఉంటుందని అన్నారు.ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు.వారిపై కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశామన్నారు. గంజాయి రవాణాతో సంబంధం ఉన్న మరి కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు.జిల్లాలో గంజాయి రవాణా ను అడ్డుకుంటామని సిపి తెలిపారు.అక్రమంగా గంజాయి రవాణాను అడ్డుకున్న పోలీసులకు సీపీ రివార్డు ప్రకటించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం ఏసీపీ గణేష్ ఆధ్వర్యంలో ఖమ్మం టూటౌన్ సీఐ శ్రీధర్ తన సిబ్బందితో కలిసి నగరంలోని వైరా నుంచి సూర్యపేట వెళ్లే రహదారిలో టేకులపల్లి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నుంచి మహారాష్ట్ర లోని ఆకేల పట్టణానికి గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించి ఆ డీసీఎంలో తరలిస్తున్నట్లు సీపీ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల సరిహద్దుల మీదగా గంజాయి అక్రమ రవాణాలను నియంత్రించేందుకు భాగంగా ప్రత్యేక బ్రుందాలను ఏర్పుట చేసి పకడ్భంది చర్యలు చేపట్టి గంజాయి తరలింపు మూలాలను పసిగట్టే పనిలో ఉన్నామని తెలిపారు. మహారాష్ట్ర లోని ఆకేల కు చెందిన షేక్ ఆసీఫ్, సాజిద్ మహ్మద్ ఖాన్ లను పోలీసులు అదుపులోకి తీసుకోగా, మధ్యవర్తులు రహుల్, ప్రసాద్, శ్రీనివాస్ రావు, మహేష్, సప్లేయర్ గణేష్, రిసీవర్ నిజామాబాద్ కు చెంది మహేష్, ఆకేలకు చెందిన సమీర్ లను పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గణేష్, సీఐ శ్రీదర్, ఎస్ఐలు హాజరైయ్యారు.

# గంజాయి దొంగలు దొరికారు

**-రూ.97.60లక్షల విలువ చేసే 488కేజీల గంజాయి పట్టివేత**

**-ఇద్దరు వ్యక్తులను అరెస్ట్..రిమాండ్**

**-విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ**






(భద్రాచలం/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

భద్రాచలం పోలీసులు నిషేదిత గంజాయిని పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పక్కా సమాచారంతో పోలీసులు పట్టుకోగా, రూ.97,60,000 విలువ చేసే 488 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినిత్ తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంజాయికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా సీసీఎస్ పోలీసులు, భద్రాచలం పోలీసులు తమ సిబ్బందితో కలిసి భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా బస్టాండ్ వైపు నుండి భద్రాచలం వైపు గా వస్తున్న రెండు ఇన్నోవా వాహనాలు పోలీసులను చూసి కార్లను అక్కడ వదిలేసిన డ్రైవర్లు పరారైయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు తక్షణమే డ్రైవర్లను పట్టుకుని విచారించగా ఈ వాహనాల్లో గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారు. ఏపీ29,బీఆర్1116 , ఏపీ09ఏజడ్9868 నెంబర్ కల్గిన రెండు ఇన్నోవా కార్లలో సుమారు రూ.97,60,000 విలువ చేసే 488 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లుగా గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిసా సరిహద్దు పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర, జహీర్ బాద్ కు చెందిన అమీర్ అనే వ్యక్తికి అమ్మడానికి తరలిస్తున్నటలు విచారణ తేలిందని ఎస్పీ చెప్పారు. ముఖ్య నిందితుడైన శివశంకర్ రెడ్డి మూడు కేసులలో ఉన్నాడని, అతని ప్రవర్తన లో మార్పు రాకపోవడంతో అతనిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన వీరి నుండి228 ప్యాకెట్లలోని 488 కేజీల గంజాయిని, 2 ఇన్నోవా కార్లను, 1 మొబైల్ పోన్ న్ను స్వాధినం చేసుకుంటన్నలు ఎస్పీ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి, రిమాండ్ చేసి చేసినట్లు తెలిపారు.

# మూడో విడత అక్రిడిటేషన్‌లను వెంటనే మంజూరు చేయాలి

ఖమ్మం, ఫిబ్రవరి 13(విజయంన్యూస్):

ఖమ్మం జిల్లాలో అర్హత కలిగిన జర్నలిస్టులకు మూడో విడతలో అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం వినతిపత్రం అందజేశారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి అర్హులైన జర్నలిస్టులందరికీ మూడో విడతలో అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కలెక్టర్ వి. పి. గౌతమ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... అక్రిడేషన్ ల కోసం జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మూడో విడత అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. యమ్ ప్యానల్ లిస్టులో ఉండి, గడచిన రెండు దఫాలలో అక్రిడేషన్లు రాకుండా మిగిలిన జర్నలిస్టులందరికి మూడో విడతలో కార్డులు మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలోనే అక్రిడిటేషన్ కమిటీని మరో మారు సమావేశపరిచి అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, దీనికి సంబంధించిన విధి విధానాలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు (ఐజేయు) వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, టీఎస్ చక్రవర్తి, రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి రామకృష్ణ, సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, మహిళా ప్రతినిధి వంగూరు ఈశ్వరి, నాయకులు వడ్డే రామారావు, మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ సంకీర్తన సన్మానించిన సర్పంచ్ మర్రి

అశ్వాపురం ఫిబ్రవరి 13 (విజయం న్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రికి నూతనంగా వచ్చిన ప్రభుత్వ వైద్యురాలు ఈరోజు మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిర్యాన్ని సందర్శించిన నేపథ్యంలో సంకీర్తన మొదటి సారి మొండికుంట గ్రామ పంచాయితీ కి వచ్చిన సందర్భంగా సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో 'సన్మాన' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సైదులు, సీనియర్ ఏఎన్ఎం లలిత కుమారి, ఏఎన్ఎం నాగమణి, కృష్ణవేణి, మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుండె బరువై.. కుటుంబ పోషణ భారమై..

**-అరకొర జీతాలతో జీవనం.**

**-దశాబ్దాలుగా చేస్తున్న మారని జీవితాలు.**

**-మానసిక ఒత్తిడిలో విద్యుత్ మీటర్ రీడర్స్.**

**-ఆరోగ్య సమస్యలతో సతమతం.**

**-శ్రమకు తగ్గ ఫలితం కాదని ఆవేదన.**

తల్లాడ ఫిబ్రవరి విజయం న్యూస్:

విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాల కొద్దీ పనిచేస్తూ అరకోరా జీతాలతో కుటుంబ సమస్యలతో సతమతమవుతూ కుటుంబాలను నెట్టుకొస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్. ఖమ్మం జిల్లా పరిధిలోని సుమారు 2400 మంది స్పాట్ రీడర్స్ పని చేస్తున్నారు. విద్యుత్ శాఖలో తమకు కేటాయించిన పనిలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ సమయానికి బిల్స్ పూర్తి చేసి విద్యుత్ శాఖ పునరుద్ధరణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న వారి జీతాలలో కానీ జీవితాలలో కానీ ఎటువంటి మార్పు రాలేదు. ఒక్కొక్క మండలంలో సుమారు 11 వేల కలెక్షన్లు ఉండగా కలెక్షన్లు 15 రోజులలో మీటర్ రీడింగ్ పూర్తి చేసి ఆఫీసులో సబ్మిట్ చేయాలని అధికారులు హుకుం జారీ చేస్తారు. క్షేత్రస్థాయిలో స్పాట్ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తో అధికారులకు సంబంధం లేకుండా మీరు పూర్తి చేయాలి అని ఆదేశాలతో



తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటూ తమ ఉద్యోగం బాధ్యత నిర్వహిస్తున్నారు. కుటుంబ నిర్వహణ బాధ్యత నిర్వహిస్తూ ఉద్యోగ ఒత్తిడిని భరిస్తూ అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంది జీవతం నెట్టుకొస్తున్నారు. కనీసం కార్మికులకు అమలు చేస్తున్న ఎటువంటి చట్టాలు కానీ వీరికి వర్తించవు. శ్రమకు తగ్గ ఫలితం కూడా వీరికి లభించదు. బిల్స్ కలెక్షన్ చేయాలని అధికారులా ఆదేశాలతో ఆరోగ్య సమస్యలను కూడా లెక్కచేయకుండా తమ బాధ్యతను నిర్వహిస్తున్నామని అనేకమంది స్పాట్ బిల్డర్స్ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమ జీవితాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడే ఆగిపోయాయని పెరుగుతున్న రేట్లు కనుగుణంగా ఇచ్చే జీతాలు అరకొరగా ఉండటం కుటుంబ పోషణ తలక మించిన భారమై పిల్లల పోషణ కూడా బరువవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న అధికారులు మారిన తమ జీవితాలు మాత్రం మారటం లేదని ఎంతమంది అధికారులకు తమ ఆవేదన చెప్పుకున్న ఎటువంటి ఉపయోగం లేదని వాపోతున్నారు. వేరే గ్రామాలకు వెళ్లి రీడింగ్ తీసే ఖర్చులు కూడా స్పాట్ రిడర్స్ భరించాల్సి వస్తుంది. అనుకోని అనారోగ్య సమస్య తలెత్తి ఆనెల ఇంటిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడితే జీతం లేక కుటుంబ పోసిన భారమై అధికారుల సహాయం కరువై దిక్కుతోచని స్థితిలోకి కుటుంబాలు వెళ్ళిపోతున్నాయి. ఇంతకుముందు ఇచ్చే మిషన్లు సమస్యలతో మిషన్ పనిచేయక సమస్యలు ఎదుర్కొంటూనే తమ బాధ్యత పూర్తి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అధికారులు ఇచ్చిన టార్గెట్ పూర్తిచేయాలని ఉద్దేశంతో తమ బంధువుల శుభకార్యాలకు సావులకు కూడా వెళ్లలేక తమ విధులు నిర్వహిస్తున్నామని ఎప్పటికైనా తమ జీవితాలు మారుతాయా అని ఎదురుచూస్తూ ఉండటం తప్ప ఏమీ చేయలేని దినస్థితిలో మిగిలిపోతున్నారు.







# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి.

## జోడో యాత్ర సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు ఏ రేవంత్ రెడ్డికి , ఎమ్మెల్యే సీతక్కకు వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు .

మణుగూరు ఫిబ్రవరి 13 (విజయం న్యూస్)

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు ఇతర సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ జోడో యాత్ర సందర్భంగా మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు అనుముల రేవంత్ రెడ్డి కి, ములుగు శాసనసభ్యులు ధనసిరి సీతక్క కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ తెలంగాణలో సింగరేణి అత్యంత కీలక పరిశ్రమ అంతేగాకుండా తెలంగాణకు ఆర్థిక వెన్నెముక బొగ్గు ఉత్పత్తి తో పాటు విద్యుత్ ఉత్పత్తిలో కూడా తనదైన శైలిలో ముందుకు సాగుతోందని, దక్షిణాది పరిశ్రమలకు ఆయువు పట్టు కూడా అని అట్టి సింగరేణి సంస్థలో వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో 18 వేల పైచిలుకు కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకదలతో పాటు అన్ని విభాగాలలో రైల్వే సైడింగ్,భారీ యంత్రాల హెల్పర్లుగా, వాషింగ్ ప్లాంట్,బ్లాస్టింగ్,కోల్ ట్రాన్స్ పోర్ట్ , కన్వీనెన్స్ మరియు ఇతర వాహన డ్రైవర్లుగా, సి ఎస్ పి బెల్ట్ క్లీనింగ్, షేల్ పికింగ్ ,సివిల్, గెస్ట్ హౌస్ ,సెక్యూరిటీ, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్యం, రోడ్స్ క్లీనింగ్, భూగర్భగనులు, మురుగునీటి శు ద్ధి ప్లాంట్, సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్, సిల్ట్ వర్కర్స్ ఇలా పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా సంస్థకు సేవలు అందిస్తున్నారని ఓబి వర్కర్లు గా కూడా వీరు సింగరేణికి విశేష సేవలు అందిస్తున్నారని,కానీ 20 సంవత్సరాలుగా వీరు సింగరేణిలో పనిచేస్తున్నప్పటికీ కూడా గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వీరి జీతాలలో ఎలాంటి మార్పు లేదని పెరుగుతున్న నిత్యవసర వస్తువులు విద్య వైద్యం ఇంటి కిరాయిలు ఖర్చులతో సమానంగా వీరి జీతభత్యాలు పెరగని పరిస్థితని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని ఏనాటికైనా తమ జీతాలు పెరగక పోతాయా తమ జీవితాల్లో మార్పు రాకపోతుందా అన్న ఆశాభావం వీరిదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఈ సమస్య పరిష్కారానికి 2013 లో జాతీయస్థాయిలో బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందంతో పాటు వీరికి కూడా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కమిటీ సిఫారసు చేశారని పెరిగిన వేతనాలు కోల్ ఇండియాలో అమలవుతున్నప్పటికీ సింగరేణిలో ఇప్పటికీ అమలు కాని పరిస్థితని దీని అమలుకై సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు నిత్యం ఏదో ఒక చోట, ఏదో ఒక నిరసన తెలియజేస్తూనే ఉన్నారని కానీ ఫలితం శూన్యం అని ఈ నేపథ్యంలో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా షెడ్యూల్డ్ ఏరియాలో కొంతమేర వేతన పెంపు అమలుకై జీవో నెంబర్ 22 విడుదల చేసినప్పటికీ గెజిట్ కాని కారణంగా ఇప్పటికీ తెలంగాణ వ్యాప్తంగా ఈ జీవో అమలు కావడం లేదని, సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు తీర్పు కూడా అమలు కాని పరిస్థితి అని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా చట్టసభల్లో ఈ అంశాన్ని చర్చకు తీసుకురావాలని తర్వాత జరిగే ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చి పరిష్కరించాలని ఆయన్ని కోరమన్నారు అదేవిధంగా ఈ క్రింది అంశాలు కూడా పరిశీలించాలని మనవి చేశామన్నారు, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, జీవో నెంబర్ 22 లేదా సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలి , సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంక్షేమానికి పథకాలు రూపకల్పన చేయాలి బ్యాంక్ లలో సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలి ,సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సొంత ఇంటి పథకానికి ప్రభుత్వాలు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి,సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో పాల్గొనేందుకు కాంటాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలి,సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు పిల్లలకు సింగరేణిలో ఉచిత విద్య కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు కూడా అందచేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అసంఘటితరంగ సంక్షేమ పథకాలు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కూడా వర్తింపజేయాలి ,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, సింగరేణి ఓబీ కంపెనీలలో, సింగరేణి సివిల్ కాంట్రాక్టు పనులలో భూ నిర్వాసితులకు స్థానికులకు ఉపాధి కల్పించే విషయంలో ఆయా కాంట్రాక్టర్లు సుముఖంగా లేరని ఈ విషయమై సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించాలని వినతిపత్రం కోరామన్నారు ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ నా సర్ పాషా, ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, ఓబి వర్కర్స్ నాయకులు పెనుగొండ నాగార్జున, సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు జి సాయికుమార్, యు శివరామకృష్ణ, కే రవికుమార్, వి శంకర్ నాయక్ ఎం సాంబశివరావు, ఐ గోపి, రావుల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ధనసిరి సూర్య, పులిపాటి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి.

-ధర్మసోత్ దశరథ్ నాయక్.





**ఏన్కూర్, ఫిబ్రవరి 13 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండల కేంద్రంలోని హీమామ్ నగర్ గ్రామంలో మండల అధ్యక్షుడు. గుగులోతు రాందాస్ నాయక్. (నాన్కు ) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి. రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. 284వ జన్మదిన వేడుకలకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. సెలవు దినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తారీకు. అధికారికంగా జరుపుతుంది కాబట్టి. ప్రతి మండలానికి ఒక కోటి రూపాయలు నిధులు సుమకూర్చాలని. లంబాడీల సంప్రదాయ ప్రకారంగా సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరపాలని. వారు ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. భూక్య. భీముడు నాయక్. భూక్య. కిషన్ నాయక్. గుగులోతు.లక్ష్మణ్ నాయక్. భూక్య. శీను నాయక్. గుగులోతు.లక్ష్మణ్ నాయక్. లకావత్.నవీన్ నాయక్. లకావత్.వీరన్న నాయక్. భూక్య.ఉనికి బాయి. రమా బాయి . కృష్ణ నాయక్ శీను నాయక్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ దొడ్డ.



**తల్లాడ ఫిబ్రవరి 13 విజయం న్యూస్:**

సోమవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో వివిధ గ్రామాలలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో పాల్గొన్నారు.


బిల్లుపాడు గ్రామంలో చిర్ర పుల్లమ్మ ఇంటి దగ్గర నుండి బొజ్జ గాని కృష్ణ ఇంటి వరకు ఐదు లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఎంపీపీ పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం తల్లాడ రైతు వేదికలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన నూతనకల్ గ్రామానికి చెందిన పమ్మి మురళి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విడుదల చేసిన చెక్కును కుటుంబ సభ్యులకు ఎంపీపీ దొడ్డ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగులు,ధూపాటి భద్రరాజు భద్రరాజు,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వెంకట్ లాల్ఎంపీడీవో రవీంద్రారెడ్డి,వైద్యాధికారి రత్న మనోహర్, భాస్కరరావు,హెల్త్ సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**ఏన్కూర్, ఫిబ్రవరి 13 (విజయం న్యూస్)**

వైరాలో ఈనెల 15న నియోజకవర్గస్థాయిలో జరిగే పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి వర్గం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ భాయ్ కోరారు సోమవారం ఏన్కూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనన్న ప్రజల మనిషి అని ప్రజాభిమానం గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజాబలం ఉన్న ఏకైక నాయకుడు పొంగులేటి శ్రీనన్న అని అన్నారు ఏన్కూరు మండలం నుంచి 15న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి భారీగా అభిమానులు కార్యకర్తలు తరలి రావాలని విజయభాయి కోరారు. ఈ సమావేశంలో స్వర్ణ ప్రహ్లాద రావు వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల్ల శివకుమార్, యుగంధర్, నాగేశ్వరరావు, నరేష్, నరేష్, సత్యం, లక్ష్మీనారాయణ, దిలీప్, రామారావు, చంద్రశేఖర్, సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ ఆధ్వర్యంలో తుళ్లూరి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు



**అశ్వాపురం ఫిబ్రవరి 13 (విజయం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ గౌ"శ్రీ లితుళ్ళూరి బ్రహ్మయ్యలి పుట్టినరోజు సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్,%ూ౨% ఖదీర్, నరేష్,మండల నాయకులు ముత్తినేని వాసు,ఓరుగంటి రమేష్,వేములపల్లి రమేష్,ఎక్కటి పున్నారెడ్డి,ఎక్కటి సత్యనారాయణ రెడ్డి,తుళ్లూరి వీరన్న,తుళ్లూరి రమేష్,బొబ్బాల నాగేశ్వరరావు,నర్రా సంపత్,పాయం సర్వేశ్వరరావు,వలబోజు మురళీకృష్ణ,పర్వత నరేష్,అక్కినపల్లి రమేష్,ఆదివాషి నియోజకవర్గ నాయకులు పొడియం అనిల్,%వీతీజూం% మండల అధ్యక్షులు రావులపల్లి వెంకటనర్సయ్య,%ుఎయిుఏ% జిల్లా నాయకులు దేపంగి వెంకటరమణ,ఎలకలగూడెం ఉపసర్పంచ్ బూర్క అశోక్,మదమంచి వెంకటేశ్వరరావు,సోంపల్లి రఘురాం,వరప్రసాద్ (లడ్డు),తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకున్న బాధితులు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవనసముదాయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి "గ్రీవెన్స్ డే" కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలిస్తూ, దరఖాస్తులను ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంకు చెందిన గుమ్మా వెంకటరామనర్సయ్య తాను వికలాంగుడనని తన తండ్రి గారు అయినటువంటి గుమ్మా కృష్ణయ్య, యస్.యస్.పి కల్లూరు డివిజన్ నందు లస్కర్ గా విధులు నిర్వహించి పదవి వరమణ పొందారని పింఛను ఎఎపొందుతూ తేది. 12-1-2019 లో మరణించారని తన తల్లి గారు కూడా 2010లోనే మరణించారని తన తండ్రిగారి ఫించను పుస్తకములో తన పేరు నమోదు చేయడం జరిగినదని ప్రభుత్వ మార్గదర్శణాలకనుగుణంగా తన తండ్రిగారి పిన్షన్ వికలాంగుడనైన తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యకై ఎన్.ఎస్.యల్.బిసి అధికారికి సూచించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామంకు చెందిన కాళ్ళ సూర్యనారాయణ తనకు వెలుగుమట్ల రెవెన్యూ సర్వేనెం. 4/అ/1లో 5.27 గుంటల వ్యవసాయ భూమి కలదని అట్టి భూమికి పట్టాదారు పాసుపుస్తకము మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యకై ఖమ్మం అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ అడవి మల్లెల గ్రామం సర్వేనెం. 1లో సన్న, చిన్నకారు రైతులకు సాగులో ఉండి నేటికి పట్టాదారు పాసు పుస్తకాలు అందలేదని వారికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అందడంలేదని అట్టి భూ సమస్యలను పరిష్కరించి పాసు పుస్తకాలు మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి సమస్యకు సంబంధించి నివేదిక సమర్పించాల్సిందిగా పెనుబల్లి మండల తహశీల్దారును ఆదేశించారు.



ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం గ్రామంకు చెందిన రైతులు సర్వేనెం. 402లో 50 మందికి ఎకరం, అర ఎకరం చొప్పున భూమిని ప్రభుత్వం వారు అందించడం జరిగినదని గత 35 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని వాటికి పానుపుస్తకములు మంజూరు. చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై ధరని అధికారి, ఎర్రుపాలెం తహశీల్దారును. కలెక్టర్ ఆదేశించారు, మధిర మండలం సిరిపురం గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తమ గ్రామం సిరపురంలో య.14-21 కుంటల భూమిలో స్మశాన వాటిక ఉందని అట్టి స్మశాన వాటికను సర్వే చేయించి హద్దులు. నిర్ణయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై మధిర తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంకు చెందిన కందుల వీరబాబు తన తండ్రి పెద్ద వెంకన్న 2019వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో మరణించినారని, ఆపధ్భాందు పథంకు కొరకు దరఖాస్తు చేయడం జరిగినదని ఆపద్మాందు పథకంను అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా రెవెన్యూ అధికారికి కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్లు. స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు "గ్రీవెన్స్ డే" లో పాల్గొన్నారు.

# పాలేరులో పురుగుల దండు



## రహదారిని ముట్టడించిన తెల్లపురుగులు

**(ఖమ్మం-విజయంన్యూస్):**

జిల్లాలో కూసుమంచి మండలం పాలేరులో పురుగుల దండు సుడిగాలిలా దూసుకొచ్చాయి. ఖమ్మం- సూర్యాపేట రోడ్డుపై మబ్బుల తరహాలో పురుగుల దండు దట్టంగా వ్యాపించింది. దీంతో ఈ జాతీయ రహదారిపై ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దోమల దండుతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం సమీపంలోని ఖమ్మం-సూర్యాపేట రహదారిపై ఉన్నట్లుండి ఒక్కసారిగా లక్షల్లో తెల్లపురుగులు రోడ్డుపైకి వచ్చాయి. తెల్లవారుజాము నుంచి రాత్రి 10గంటల వరకు పాలేరు జలాశయం సమీపంలోని ట్యాంక్ బండ్ వద్ద పురుగుల దండు రహదారిని ముట్టడించింది. ట్యాంక్ బండ్ నుంచి పాలేరు బస్టాండ్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం పాటు పురుగుల దండు రోడ్డుపై తిరుగుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారుల కంట్లో పడుతుండటంతో చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రమాదకర పరిస్థితులు ఏర్పడటంతో స్థానికులు భయపడ్డారు. అయితే ఇంత పెద్ద ఎత్తున్న పురుగులు రావడం పట్ల స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే ప్రజలేవ్వరు భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఏడాది శీతాకాలంలో చలితీవ్ర అధికంగా ఉన్నప్పుడు, మధ్నాహ్నా సమయంలో ఎండతీవ్రత పెరిగినప్పుడు అటుఇటుగాని వాతావరణ పరిస్థితుల్లో పాలేరు జలాశయంపై తిరిగే పురుగులన్ని ఒడ్డుకు చేరాయని, ఆ పరుగుల జీవన సమయం మూడు రోజులు మాత్రమేనని, ఆ తరువాత చనిపోతాయని మత్స్యశాఖ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.





## శివరాత్రికి ముస్తాభవుతున్న కనకగుట్ట శివాలయం

**చంద్రుగొండ విజయం న్యూస్ ( ఫిభ్రవరి.13)**

రాబోతున్న శివరాత్రి కి చంద్రుగొండ మండలం లోని కనిగిరి గుట్ట శివాలయం ముస్తాబవుతుంది.అత్యంత వైభవంగా ఈ ఆలయం లో శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం పరిసర జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైంది.ఈనెల 18న జరగబోయే శివరాత్రికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తుండగా, ఈ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ బందోబస్తును ఏర్పాటు చేయబోతుంది.అందుకు గాను ఈ రోజు ఎస్.ఐ గొల్లపల్లి విజయలక్ష్మి పరిసరాలను పరిస్థితిని పరిశీలించారు.

## భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలిపిన సిపిఐ నాయకులు.



**అశ్వాపురం, ఫిబ్రవరి 13, (విజయం న్యూస్)**

సోమవారం మండలంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ భారత్ జోడోయాత్ర కు సంఘీభావం తెలిపి సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు కలిసి నడిచిన సిపిఐ నాయకులు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్, మల్లికార్జున్, పవన్ సాయి, దండి నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమాన్ని సందర్శించిన రేవంత్ రెడ్డి.



**అశ్వాపురం, ఫిబ్రవరి 13, (విజయం న్యూస్)**

మండలంలోని మంచికంటి నగర్ హరిఫా మరియు రోస్ని వృద్ధాశ్రమాన్ని సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సందర్శించారు. వృద్ధుల సమస్యలు తెలుసుకుని చలించిపోయిన రేవంత్ రెడ్డి. వృద్ధులతో ముచ్చటించి వాటర్ సమస్యను తీర్చుడానికి సొంత ఖర్చులతో బోర్ వెల్ వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులను, ఆశ్రమాలను అన్నివిధాలా ఆదుకుంటామని అన్నారు.

## కనీస వేతనం కల్పించాలి

**నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 13/విజయం న్యూస్:-**

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సిఐటియు కట్ల నరసింహచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో రెండోరోజు పాదయాత్రను పాత్రాపురం నుంచి వెంకటాపురం ఎంపీడీవో కార్యాలయం వరకు సోమవారం కొనసాగించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా నరసింహాచారి మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు అందిస్తున్న సేవలను, వారి ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు రూ.15,600 ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి 28న జరగబోయే పాదయాత్రకు మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి అందజేశారు. సిఐటియు మండల నాయకులు ప్రేమ కుమారి,రమణ, సంద్ర సమ్మయ్య,వాయిలాల పోశాలు, గ్రామపంచాయతీ సిబ్బంది రంజిత్, లక్ష్మణరావు ,అనూష,తాటిశ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో సీపీఐకి షాక్

## -రేవంత్ రెడ్డి పాదయాత్రలో హాజరైన సీపీఐ, ఏఐటీయుసీ నేతలు
## -రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారిన సీపీఐ నేతల మద్దతు అంశం



(మణుగూరు/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)


ఒక వైపు సీపీఐ పార్టీ అధికార బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. రాష్ట్ర కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు బీఆర్ఎస్ పార్టీని సపోర్టు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడువ అని, బీజేపీని ఓడించాలంటే బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని ఆపార్టీ అవిర్భవ వేదిక సాక్షిగా చెప్పారు. అదే విషయాన్ని అనేక మీడియా సమావేశాల్లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. కానీ సీపీఐ పార్టీకి పినపాక నియోజకవర్గ సీపీఐ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపి, పాదయాత్రలో పాల్గొన్నారు. సీపీఐ జెండాలతో, ఏఐటీయుసీ జెండాలను చేతబట్టిన సీపీఐ నాయకులు రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడారు. ఏం చెప్పారో తెలియదు కానీ పాదయాత్రలో మాత్రం చాలా దూరం రేవంత్ రెడ్డితో కలిసి నడిచారు. సమస్యలను విన్నవించారు. సింగరేణిని కాపాడాలని కోరారు. దీంతో రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి మనందరి బాధ్యత అని, దానిని కాపాడే శక్తి కాంగ్రెస్ కు ఉందని హామినిచ్చారు. అంతే కాకుండా ఉక్కు కర్మాగార పరిశ్రమను స్థాపిస్తామని హామినిచ్చారు. అయితే సీపీఐ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డిని కలవడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. ఒక వైపు సీపీఐ పార్టీ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతుండగా, స్థానికంగా మాత్రం సీపీఐ నాయకులు రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొనడంతో ఇది యాధృచ్ఛకంగా జరిగిందా..? కావాలనే జరిగిందా..? అనే అంశంపై సర్వత్ర చర్చ జరుగుతోంది. ఈ విషయంపై రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏం చెప్పబోతున్నాడో చూడాలి మరి..?

**పేదలతో మాట్లాడిని రేవంత్ రెడ్డి**

రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా కొంత మందిని కలిసి వాళ్లతో మాట్లాడాడు. ఓ ఇంట్లోకి వెళ్లిన రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ఇంటికి జోడో యాత్ర స్టిక్కర్ ను వేసి మద్దతు తెలపాలని కోరారు. అలాగే మరో ఇంట్లోకి వెళ్లిన రేవంత్ రెడ్డి పేదలకు చెందిన నవారా మంచంపై కుర్చోని ముసలివాళ్లతో మాట్లాడారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అలాగే ఆర్టీసీ బస్సు ఎక్కి ప్రయాణికులతో మాట్లాడాడు. ధరలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్, కండాక్టర్ తో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు

# క్రీడా స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలి

- స్మార్ట్ కిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్.
- క్రీడా సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు.



**ఖమ్మం, ఫిబ్రవరి 13:**

విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఆయన ప్రారంభించారు. తోలుత విద్యార్థుల గౌరవ వందనాన్ని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య లు స్వీకరించారు. క్రీడల ప్రారంభ సూచికంగా గాలిలోకి బెలూన్లు ను ఎగురవేశారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ను ఎదగాలని




కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులను అన్ని అంశాలలో తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో , ఒలింపియాడ్ లు , పర్వదిన ఉత్సవాలు తదితర అన్ని అంశాలలో ఎదిగేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయకూమారి,పిఇటి క్రాంతి కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో, రన్నింగ్, మ్యూజికల్ చైర్, హర్డిల్స్, స్పూన్ లెమన్ గేమ్,టెన్ని కాయిడ్, షటిల్ తదితర వివిధ రకాల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం వరకు ఈ పోటీలను నిర్వహించిన అనంతరం నగర మేయర్ పూనకొల్లు నీరజ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య తెలియజేశారు

## కల్లూరు ఏసీపీ గా భాధ్యతలు స్వీకరించిన బి. రామానుజం

(కల్లూరు/సత్తుపల్లీ-విజయంన్యూస్)

కల్లూరు ఏసీపీ కార్యాలయంలో శనివారం ఏసీపీ గా బి. రామానుజం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు



## కలెక్టర్ గౌతంని ఆహ్వానించిన నీలాద్రి ఆలయ కమిటీ



**ఖమ్మం/పెనుబల్లి, ఫిబ్రవరి, 13(విజయంన్యూస్)**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువైయున్న నీలాద్రీశ్వరునికీ ఈ సంవత్సరం ప్రత్యేకంగా జరిగే 15, 16, 17, 18, 19 తేదీలలో ఐదు రోజుల హెూమాలు, అభిషేకాలు శివరాత్రి నాడు జరిగే పరమేశ్వరుని కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనాలని నీలాదీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ఈవో పి.వీ రమణలు జిల్లా కలెక్టర్ వి. పి గౌతమ్ కి ఆలయ మర్యాదలతో శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానం పలికారు. కళ్యాణ మహెూ త్సవంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనగలరని వారు కోరారు.

## కలెక్టర్ కు పాలాభిషేకం చేసిన ఓ కుటుంబం

### పింఛన్ మంజూరు చేసినందుకు కలెక్టర్ పోటోకు పాలాభిషేకం



(కూసుమంచి-విజయంన్యూస్)

నిత్యం రాజకీయ నాయకులకు, సీఎం, పీఎంలకు, మంత్రులకు పాలాభిషేకాలు చేయడం మనందరికి తెలిసిందే.. కానీ కలెక్టర్ కు పాలాభిషేకం చేయడం ఎక్కడైనా చూశామా..? కానీ ఓ గ్రామంలో ఓ కుటుంబం జిల్లా కలెక్టర్ పోటోకు పాలాభిషేకం చేశారు.. ఇది నమ్మలేని నిజం.. కూసుమంచి మండలంలో కలెక్టర్ కు పాలాభిషేకం చేసిన పింఛన్ బాధితులు సంఘటన జిల్లా వ్యాప్తంగా హాట్ టాఫిక్ గా మారింది. కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన ఎల్. వీరబాబు కుమారుడు పుట్టుకతో వికలాంగుడు. ఆ బాలుడికి పింఛన్లు మంజూరైనప్పటికి తండ్రికి కారు ఉందనే సాకుతో పింఛన్ కట్ చేశారు. సుమారు ఐదు నెలల పాటు ఆ బాలుడికి పింఛన్ ఇవ్వలేదు. దీంతో కూసుమంచి మండలంలోని పలు పత్రికలను సంప్రదించిగా, ప్రత్యేక కథనాలు రాయడంతో ఆ కథనాలతో వీరబాబు, తన కుమారుడితో కలిసి జిల్లా కలెక్టర్ ను కలిసి గ్రీవెన్స్ డేలో వినతి చేయగా, స్పందించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తక్షణమే ఆ బాలుడి పరిస్థితిని చూసి నిలిచిపోయిన పింఛన్ ను మంజూరు చేశారు. అంతేకాకుండా ఐదునెలలకు సంబంధించిన ఫించన్ ను తక్షణమే తన ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో స్పందించిన బాలుడి తల్లిదండ్రులు గట్టుసింగారం గ్రామంలోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ పోటోకు పాలాభిషేకం చేసి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఆ పోస్ట్ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుండటం గమనర్హం.. వేలాధి మంది ఆ పోస్టుకు రిప్లే ఇస్తూ కలెక్టర్ క్రుషికి నెటిజన్లు ధన్యవాదాలు, అభినందనలు చెబుతున్నారు.



# అసెంబ్లీ సీఎంకు రాజకీయ ప్రసంగ వేదికైంది

**-తెలంగాణ ప్రజలను గాలికి ఒదిలేసిన సీఎం కేసీఆర్**
**-గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని కోరడం రాజ్యాంగ విరుద్ధం**
**-విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి**




(ఖమ్మం/రఘునాథపాలెం-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ అనే దేవాలయంలో ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సి ఉందని, కానీ దురదృష్టశాత్తు తెలంగాణ అసెంబ్లీ సీఎం కేసీఆర్ రాజకీయ ప్రసంగానికి వేదికైందని బీజేపీ జాతీయ నేత, తమిళపాడే రాష్ట్ర సహ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పాత్రికేయుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి అసెంబ్లీని ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా రాజకీయ ప్రసంగానికి వేదికగా మార్చారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించలేనటువంటి ముఖ్యమంత్రి ప్రజల దృష్టిని మరల్చేందుకే జాతీయ పార్టీని ఏర్పాటు చేశారని, బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజలను మరియు తెలంగాణ రైతులను గాలికి వదిలేసి తెలంగాణ ప్రజల సొమ్మును తీసుకువెళ్లి పంజాబ్ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పంచడం ఎంతవరకు సమంజసమని, తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించిన తర్వాతే వేరే చోట ఇవ్వాలని అన్నారు. నరేంద్ర మోడీ రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కేజీల బియ్యం చొప్పున ఉచితంగా అందిస్తుంటే అది చూసి తట్టుకోలేనటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు కొత్త రేషన్



కార్డులు మంజూరు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని కోరడం రాజ్యాంగ విరుద్ధమని, తెలంగాణ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రయత్నిస్తున్నారని దీన్ని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని అన్నారు.

**ప్రజాగోస- బిజెపి భరోసా శక్తి కేంద్రాల ఏర్పాటు**

ప్రజాగోస- బిజెపి భరోసా శక్తి కేంద్రాల ఏర్పాటు కార్నర్ మీటింగ్ ఖమ్మం నియోజవర్గం ఒకటో పట్టణం 41వ డివిజన్లో శక్తి కేంద్ర ఇన్చార్జ్ చింతమల్ల వీరస్వామి ఆధ్వర్యంలో జరిగింది తెలంగాణలో బిజెపి రావాలి- బీఆర్ఎస్ పోవాలి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా







యోజనను తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని అన్నారు బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కలలు కంటున్నారని అవి పగటి కలలుగానే మిగులుతాయని దేశ ప్రజలందరూ ఔరేక్ బార్ మోదీ సర్కార్ అని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేంద్రరావు, రాష్ట్ర నాయకులు గెంటాల విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్ , రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, జిల్లా అధికార ప్రతినిధులు అత్తి విజయ రెడ్డి, వీరవల్లి రాజేష్ గుప్తా, నూకల రామ్మోహన్ రెడ్డి, నల్లగట్టు ప్రవీణ్, యువర్ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరుగౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, విక్రమ్ జాదవ్, పసుమర్తి సతీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎల్లన్న నగర్ పేద గిరిజనులపోడు భూములను సర్వే చేయాలి

**ఎల్లన్న నగర్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసిన రైతులు**
**కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ప్రజాపంథ**

(రఘునాథపాలెం-విజయంన్యూస్)

కొనిజర్ల మండలం, ఎల్లన్న నగర్ గిరిజనులు,పేదలు తమ పోడు భూములనుతక్షణమే సర్వే చేసి, హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆది సోమవారాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో పాదయాత్ర చేసుకుంటూ వచ్చి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాదయాత్రకు ఇల్లందు మాజీ శాసనసభ్యులు, ఏ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య హాజరై పాదయాత్రలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి గుమ్మడి నరసయ్య ప్రసంగిస్తూ, ఎల్లన్న నగర్ గ్రామంలో మూడు భూములను సర్వే చేసే పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములకు హక్కులు కల్పిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన ఎల్లన్న నగర్ లో పోడు భూములను సర్వే చేయకుండా హక్కులు ఎలా వస్తాయని ఆయన అన్నారు. ఎల్లన్న నగర్ లో400ఎకరాలకు పోడు భూములకు150 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ప్రతి వరకు సర్వే చేయకపోవడం దారు ణమన్నారు. గిరిజన ప్రజలుఎన్నోసార్లు అధికారులకు విన్నపాలు చేసుకున్నారని, ఆందోళన చేసినారని, అధికారులు మాత్రం "చేస్తాం చూస్తామంటున్నారని" ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు హక్కులు కల్పిస్తామని చెప్తున్నారని ఎల్లన్న నగర్ ప్రజలకుమాత్రం పోడు భూములను లను సర్వే చేసి హక్కు పత్రాలివ్వలేదన్నారు. తక్షణమేహక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు. రెండు రోజులుగా సాగిన పాదయాత్రలో మహిళలు, చంటి పిల్లలతో,వృద్ధులు, పురుషులు గుబ్బగుర్తి, రాంపురం,తీగల బంజర, మెకాలకుంట, లాలాపురం, పల్లిపాడు కొనిజర్ల,తనికెళ్ళ, వెంకటాయపాలెం గ్రామాల మీదుగా పాదయాత్రను వినూత్నంగా నిర్వహించినారు. ఆదివారం రాత్రి తనికెళ్ల వద్ద రోడ్డు పక్కనే బస్ చేసినారు. సోమవారం రెండో రోజు పాదయాత్రగా బయలుదేరి కలెక్టర్ ఆఫీస్ కు చేరుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ. కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించినారు. గిరిజనులు కలెక్టర్ ఆఫీస్ లోపలికి వెళుతుంటే , పోలీసులు అడ్డుకున్నారు. అక్కడే గిరిజనులు రోడ్డుపైన బయట నుంచి ప్రభుత్వం మీద నిరసనగా నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు హాజరై మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు, ఆవుల అశోక్, బందేల వెంకయ్య, కే శ్రీనివాస్ ఎస్కే లాల్మియా,పాశం అప్పారావు సి ఎల్సి జిల్లా నాయకులు డి శిరీష, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, డి చందు, ఇఫ్టు నాయకులు పి రామదాస్, గోగుల సోములు, రాపోలు కృష్ణ, నునావత్ శ్రీను రమేష్,సురేషు, సునీత, గండికోట బాబు తదితరులు పాల్గొన్నారు




# పోడు భూములకు పట్టాలు జారీకి చర్యలు వేగవంతం చేయండి

**వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు ఆదేశించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, ఫిబ్రవరి 13(విజయంన్యూస్):** పోడు భూముల పట్టాల జారీకి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఎఫ్ఆర్వో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోడు భూముల పట్టాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడు భూముల పట్టాల విషయమై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తుల క్షేత్ర పరిశీలనచేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసినందుకు కలెక్టర్ అధికారులను అభినందించారు. పట్టాల పై ఇంటిపేరు, పేర్లలో ఒత్తులు, పొల్లులు, అచ్చు తప్పులు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. సింగరేణి, సత్తుపల్లి, కొణిజేర్ల, కామేపల్లి, పెనుబల్లి, రఘునాథపాలెం మండలాల్లో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీ చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.